వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## చెర్లోపల్లెలో ఎన్నికల ప్రచారం

పెండ్లిమర్రి, మే 1, ప్రభాతవార్త:
అంజలి ఆధ్వర్యంలో బుధవారం చెర్లోపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ సంక్షేమపథకాల గురించి ప్రజలకు వివరించారు. కమలాపురంనియోజకవర్గంలోపుత్తా చైతన్యరెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారంలో టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు

కమలాపురం...
కమలాపురం మండలంలోని నల్లింగాయపల్లెలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి అందించబోతున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రజల సంక్షేమమే వైకాపా అజెండా

### ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్అహ్మద్



మదనపల్లె, మే 1 ప్రభాతవార్త :
ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అజెండా అని ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్అహ్మద్ తెలిపారు. బుధవారం రామసముద్రం, నిమ్మనపల్లె మండలాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ఐదేళ్ళలో చేపట్టిన సంక్షేమ పథకాల గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో వైకాపాను ఆదరించి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తే సంక్షేమ పథకలు యదావిధిగా కొనసాగుతాయన్నారు. మోసపూరిత మ్యాన్‌పెస్టు హామీలతో ప్రజల వద్దకు వస్తున్న టిడిపి నాయకులను నమ్మవద్దంటూ ప్రజలను కోరారు. చెప్పిన హామీలన్నీ నెరవేర్చే వైకాపాను ఆదరించి ఈ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఎంపి అభ్యర్థి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నిస్సార్అహ్మద్ ఎన్నికల ప్రచారానికి గ్రామాల్లో విశేష స్పందన లభిస్తోందని ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

## టీడీపీ నేత చంద్రబాబునాయుడు వాగ్దానాలను ప్రజలు నమ్మరు

### - ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎంపి అవినాష్‌రెడ్డి

కడప కార్పొరేషన్, మే 1, ప్రభాతవార్త:
టీడీపీ నేత చంద్రబాబునాయుడు వాగ్దానాలు నీటిమీద రాతలేనని ప్రజలు నమ్మరని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబులు ఎద్దేవా చేశారు. 2014 అధికారంలోకి వచ్చిన టీడీపీ ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చలేదని దుయ్యబట్టారు. టీడీపీ జనసేన బీజేపీ కలిసి వచ్చినా గెలిచేది లేదని ధీమా వ్యక్తం చేశారు. 44వ డివిజన్ వైసీపీ ఇన్‌ఛార్జి వెల్లాల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కడపలో 44, 45 డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బాలాజీ నగర్ మొత్తం సుడిగాలి పర్యటన చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. జగన్ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరో సారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, నిత్యానందరెడ్డి, పులి సునీల్‌కుమార్, వైకాపా నాయకులు జైజైరెడ్డి, వెల్లాల రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నాగేంద్రారెడ్డి, వీరబల్లి బసిరెడ్డి, వీరబల్లి సునీల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జైచంద్రారెడ్డి, శ్రీరంజన్‌రెడ్డి, గోపాలకృష్ణ, మునిశేఖర్‌రెడ్డి, అర్జున్, నాగరాజు, జాషువా, లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి, అంజి, మనోజ్‌కుమార్, సంపత్, షఫీ, మహిళా నాయకులు తెలుగు పులి వెంకట సుబ్బమ్మ, నారాయణమ్మ, రాజేశ్వరి, విజయకుమారి, కృష్ణవేణి, చైతల్య, సునీత, కార్యకర్తలు పాల్గొన్నారు.





## అవినాష్‌రెడ్డిని ఓడించడమే నా లక్ష్యం

- రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం
- మహిళలను చులకనగా చూస్తున్న ముఖ్యమంత్రి
- కేసుల కోసం బీజేపీతో చీకటి ఒప్పందాలు
- పీసీసీ చీఫ్ కడప పార్లమెంటు అభ్యర్థి షర్మిలా రెడ్డి



బద్వేలు, మే 01 ప్రభాతవార్త : ఈ ఎన్నికలలో వైఎస్. అవినాష్‌రెడ్డిని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తానని పీసీసీ అధ్యక్షురాలు, కడప పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్తి షర్మిలా రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచాచంలో భాగంగా పోరుమామిళ్ల,కలసపాడు, కాశినాయన మండలాలలో ప్రచారం నిర్వహించిన అనంతరం బద్వేలులో బుదవారం నాలుగురోడ్ల కూడలిలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హంతకుడిగా ఉన్న అవినాష్‌రెడ్డిని వెనకేసకుని అభ్యర్థిగా ప్రకటించడమే కాకుండా తనను గెలిపించాలని చెప్పడం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఎంతవరకుసమంజసమన్నారు. ఈ ఎన్నికలలో అవినాష్‌రెడ్డిపై పోరాటం చేస్తానని అతనిని ఓడించేందుకు ప్రతి గ్రామం, నియోజకవర్గం

తిరిగి ప్రచారం చేస్తానని కడప అభ్యర్థిగా పోటీచేస్తున్న నేపథ్యంలో ప్రజల ఆదరణ ఉంటుందని కోరుకుంటున్నానన్నారు. ముఖ్యమంత్రి జగన్ మహిళలను చులకనగా చూడడం జరుగుతుందన్నారు. తన సొంత చెల్లెలు అయిన నన్ను మహిళఅని చూడకుండా చులకనగా మాట్లాడి తెలుగుదేశంకు వత్తాసుపలుకుతున్నట్లు చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. తమ్ముడిని కాపాడుకునే ప్రయత్నంలో జగన్ చేస్తున్న వ్యవహారం ప్రజలు గమనిస్తున్నారన్నారు. అవినాష్‌రెడ్డిపై ఉన్న కేసులను

తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతందన్నారు. ముద్దాయిగా ఉన్న అవినాష్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేయకుండా జగన్ ముఖ్యమంత్రి హోదా లో అడ్డుకుంటూ కాపాడుతున్నారనిఆరోపించారు. వివేకా హత్యకేసులో కోట్ల రూపాయలు చేతులు మారాయని, హంతకులను చట్టసభలకు ప్రజలు పంపవద్దని విజ్ఞప్తి చేశారు. వివేకానందరెడ్డిని హత్యచేసినట్లు పూర్తి ఆధారాలు ఉన్నప్పటికీ వ్యవస్థలను జగన్ తారుమారు చేసిపక్కదోవ పట్టించారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ రాష్ట్రాభివృద్ధికి ఎంత కృషిచేశారో తెలపాలన్నారు. ఎక్కడ చూసినాఅభివృద్ధి లేదని బ్రహ్మంసాగర్, సోమశిల ఎత్తిపోతల పథకాల ద్వారా నీరందించి ఈ ప్రాంత రైతాంగాన్ని కాపాడతాననిఇచ్చిన హామీ ఏమైందన్నారు. ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డిబ్రహ్మంసాగర్ ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించాలనే సంకల్పంతో కోట్ల రూపాయల నిధలు విడుదల చేసి నియోజకవర్గంలోనిఅన్నిమండలాలకు కాలువకు నీరందించాలలనే ఏర్పాటు చేశారు. అయితే నేడు బ్రహ్మంసాగర్‌కు నీటి నిల్వలు ఉంచడమేగగనంగా మారిందని, ఇక రైతాంగానికి ఏమి నీరందిస్తారని ప్రశ్నించారు. ప్రజలు గమనించాలని జిల్లాలోని రాజకీయ పరిణామాలురాష్ట్రస్థాయిని శాసించేలా ఉన్నాయని ఇక్కడ ఓటమి జరిగితే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయన్నారు. జిల్లాలోఎంపీ అభ్యర్థిగాతనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయజ్యోతిని ఆదరించాలని ఆమె కోరారు. వామపక్షాలతో కలిసి జిల్లాలో అన్ని ప్రాంతాలలోపర్యటించి అవినాష్‌రెడ్డి హత్యారాజకీయాలను ప్రజలకు వివరిస్తామన్నారు

## నేడు కడప రాయచోటి

### మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన



... కడప ప్రభాతవార్త బ్యూరో
ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం కడప రాయచోటిలో బహిరంగ సభలో పాల్గొంటారు సాయంత్రం రాయచోటి చేరుకుని బంగ్లా వద్ద బహిరంగ సభలో పాల్గొంటారు ఈ సభను జయప్రదం చేయడానికి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారుఅనంతరం కడప కడపలో రోడ్ షో పాల్గొంటారు స్థానిక డిసిసి బ్యాంక్ నుండి సెవెన్ రోడ్స్ వద్దకు రోడ్ షో నిర్వహిస్తారు ఎందుకోసం టిడిపి అభ్యర్థి మాధవి రెడ్డి టిడిపి శ్రీనివాస్ రెడ్డి భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు ఈ సభకు భారీ ఎత్తున జనాలు హాజరవుతారని తెలిపారు

## చేసేదే చెబుతాం.. చెప్పామంటే చేస్తాం

### - వైఎస్ భారతిరెడ్డి ఇంటింటా ప్రచారం



పులివెందుల రూరల్, మే 1, ప్రభాతవార్త :
ప్రజలకు చేసేదే చెబుతామని, చెప్పామంటే ఖచ్చితంగా చేసి తీరాలన్నది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతమని, మేనిఫెస్టోలో చేర్చిన అంశాలను అమలు చేసి ఐదేళ్ల కాలంలో మంచి జరిగి ఉంటేనే ఆశీర్వదించాలంటే మీ ముందుకు వచ్చామని ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం మండల పరిధిలోని రావులకొలనులో వైఎస్ భారతిరెడ్డి, అవినాష్‌రెడ్డి సోదరి శ్వేతారెడ్డి, భార్య సమతారెడ్డి, మండల ఎన్నికల పరిశీలకుడు వీరశివారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఇతర వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా రావులకొలను గ్రామంలో కొమ్మా సుశాంత్‌రెడ్డి, సోమల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతిరెడ్డికి గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మన ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అని, గత పాలకులకు మనసు లేదని, పేదల కోసం మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి అంశాన్ని అమలు చేశామని, మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిన ప్రభుత్వం గత ప్రభుత్వమని, లంచం వివక్ష లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనాలు అందించిన ప్రభుత్వం మన ప్రభుత్వమన్నారు. గత ఐదేళ్ల కాలంలో మంచి జరిగితేనే ఆశీర్వదించాలంటూ ముందుకు వచ్చామని, సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూస రామ్మోహన్‌రెడ్డి, శివ, ఇతర మండల గ్రామ, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం హయాంలోనే రాజంపేట అభివృద్ధి

### రాజంపేట, బోయినపల్లె ప్రచారంలోటిడిపి అభ్యర్థి బాలసుబ్రమణ్యం

రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవార్త
రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఎక్కువగా అభివృద్ధి చెందిందని రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. బుధవారం రాజంపేట ఉస్మాన్ నగర్ లో,బోయినపల్లి లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉస్మాన్ నగర్ లో మైనార్టీ సోదరులను కలిశారు. తెలుగుదేశం లోనే మైనార్టీలకు ఎక్కువగా లబ్ధి చేకూరిందని వివరించారు. మైనార్టీలకు ఎక్కువ పథకాలు అమలు చేసింది తెలుగుదేశం పార్టీనే అని కరపత్రాలు అందజేసి వివరించారు. అనంతరం రాత్రి బోయినపల్లిలో చేనేత చేనేత కార్మికులను కలిశారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. చేనేత కర్మల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని గుర్తు చేశారు. మేనిఫెస్టోలో కూడా చేనేత కార్మికులకు పెద్దపీట వేశారని వివరించారు. రాజంపేటలో బుధవారం ప్రచారంలో మున్సిపల్ మల్లెల శ్రీవాణి, సీనియర్ నాయకుడు మల్లెల సుబ్బరాయుడు, గుగ్గిళ్ళ చంద్రమౌళి, పసుపులేటి సుధాకర్ ,మైనార్టీ నేత జిలాని భాష, తదితర సీనియర్ నేతలు బోయపాలెం, ఉస్మాన్ నగర్, బలిజపల్లి రోడ్డు, మన్నూరు లలో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్నారు. మైనార్టీలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో బాలసుబ్రమణ్యం తో పాటు,బూత్ కమిటీ కన్వీనర్లు. పి అష్రఫ్ అలీ ఖాన్ ...స్టేట్ డైరెక్టర్ గండికోట గుల్జార్ భాష , రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్.. జిల్లా రాజంపేట పట్టణ తెలుగుదేశం కార్యదర్శి అబూబక్కర్ , మురళిఆచారి గారు, చైతన్య రెడ్డి , ట్రాక్టర్ రమణ, కె .అబ్దుల్ రజాక్, కరీముల్లా , షాహిద్ ,ఖాదరవల్లి , మస్తాన్,పెద్ద ఎత్తున ముస్లిం యువ నాయకులు ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వైసీపీలో వర్గ విబేదాలు

: రెండువర్గాలుగా చీలిన వైసీపీ నాయకులు
: అయోమయంలో కార్యకర్తలు
: ఎన్నికలు దగ్గర పడుతుండడంతో వైసీపీలో గుబులు పుట్టిస్తున్న వర్గపోరు
: ఈ వర్గవిభేదాలు ఎంపీ ఎన్నికపై ప్రబావం చూపే అవకాశం!



బద్వేలు, మే 01 ప్రభాతవార్త :
బద్వేలు వైసీపీలో వర్గ విబేధాలు కొన్ని రోజులుగా సాగుతున్నప్పటికీ వాటిపై అదిష్టానం సరైననిర్ణయం తీసుకోలేకపోవడంతో కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. బద్వేలు వైసీపీలో కింగ్‌లా వెలిగిన ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి మాట అంటే శిలాశాసనంగా భావించే వైసీపీ నాయకులు , కార్యకర్తలకు కరెంటు రమణారెడ్డి అనే ఒక నాయకుడితో పూర్తిగా వైసీపీలో వర్గపోరు మొదలైంది. నాయకులుగాని, కార్యకర్తలుగాని ఏదైనా పనిమీద గోవిందరెడ్డి వద్దకు వెళితే కరెంటు రమణారెడ్డిని కలవాలని చెప్పడం తో కొంతమంది నాయకులు అసంతృప్తివ్యక్తం చేస్తున్నారు. నిన్నటివరకు గోవిందరెడ్డి వెనుక ఉన్న కరెంటు రమణారెడ్డి నేడు నియోజకవర్గాన్ని శాసించడమే కాకుండాఅతనికి నచ్చిన వారికి నచ్చినట్లుగా పనిచేయడం మిగిలిన వైసీపీ నాయకులకు ఎగనామం పెట్టడమే కాకుండా గోవిందరెడ్డికి కొంతమంది వైసీపీ నాయకులపై ఫిర్యాదు చేయడంతో పూర్తిగా అసమ్మతి ఏర్పండింది. కరెంటు రమణారెడ్డి మీదఅసమ్మతితో నియోజకవర్గంలో విశ్వనాథరెడ్డి తన హవాను చాటేందుకు ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ మధ్యకాలంలోఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికిపోవడంతో ఎంపీ అవినాష్‌రెడ్డి రంగప్రవేశం చేసి విశ్వనాథరెడ్డికి అదనపు సమన్వయకర్తగానియమించారు. ఈ మధ్య డాక్టర్ సుధ నామినేషన్ సందర్భంలో గోవిందరెడ్డి ఒకపక్క, మరోపక్క విశ్వనాథరెడ్డి వర్గంపోటాపోటీగా కార్యకర్తలను ప్రజలను సమన్వయం చేసినప్పటికీ నామినేషన్ పత్రాలు అందజేసేందుకు వెళ్లే సమయంలోవిశ్వనాథరెడ్డి వర్గంకు చెందిన నాయకులు కార్యకర్తలు ఒక్కసారిగా విశ్వనాథరెడ్డికి జేజేలు కొట్టడంతో గోవిందరెడ్డి అలకబూనిఅక్కడినుంచి వెళ్లిపోయారు. ఇదే సమయంలో 2 గంటలపాటు డాక్టర్ సుధ నామినేషన్ వేయకుండా గోవిందరెడ్డి కోసం ఎదురుచూశారు.తర్వాత ఎంపీ అవినాష్‌రెడ్డి పిలిచి సమన్వయం చేసి నామినేషన్ వేశారు. అప్పటినుంచి నేటి వరకు రెండువర్గాలుగా చీలి ప్రచారం సాగించడమే కాకుండా కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నారు. దీనికితోడు బద్వేలు వైసీపీనాయకులకుభూ కబ్జాలు అనే చెడ్డపేరు మూటగట్టడంతో ఈ ఎన్నికలలో కూటమికి బలం చేకూరుతుంది. బద్వేలు, పోరుమామిళ్ల, కాశినాయన , బి.కోడూరు, గోపవరం మండలాలో భారీగా భూ కబ్జాలు జరిగాయని, దీని వెనుక వైసీపీ నాయకుల హస్తంఉందని బాధితులు ఎన్నో సార్లు అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదు. ఇలాంటి సమయంలో ఎన్నికలను ప్రతిష్టాత్మకంగాతీసుకుని ముందుకుపోతున్న కూటమికి వైసీపీ నాయకులు చేసిన వ్యవహారం కొంత బలాన్ని చేకూర్చడమే కాకుండా అనుకూల వాతావరణం కల్పించింది. ఈ రెండు వర్గాలతో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అయెమయంలో పడ్డారు. ఏ వర్గానికి మొగ్గు చూపినా ఎన్నికల తర్వాత వారిని ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉంటుందని కొంతమంది వెనకడుగు వేస్తున్నారు. కొంతమంది విధిలేని పరిస్థితులలో ప్రచారానికి వెళుతున్నారు. ఈ ప్రభావం ఎంపీ అవినాష్‌రెడ్డి ఎన్నికపై పడుతుందేమోనని కార్యకర్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో వైఎస్సార్ ,జగన్ అభిమానులు ఎక్కువగా ఉన్నప్పటికీ వర్గపోరుతో కార్యకర్తలు వెనకడుగు వేయడంతో 2024 ఎన్నికలు కష్టతరంగా మారే అవకాశం లేకపోలేదు. ఇదేఅదునుగా భావించిన కూటమి నాయకులు, అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ ప్రభావం ఎన్నికపై పడే అవకాశం ఎక్కువగా ఉందని వైసీపీ నాయకులు పేర్కొంటున్నారు.

## ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి - డీఎస్పీ వినోద్‌కుమార్



## రియల్టర్‌పై హత్యాయత్నం

మదనపల్లెక్రైం, మే 1 ప్రభాతవార్త :
మదనపల్లెలోని ఓ రియల్టర్ శ్రీనివాసులురెడ్డిపై తన సొంత అన్న హత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుని కుటుంబీకుల కథనం మేరకు వివరాలిలావున్నాయి.



## రియల్టర్‌పై హత్యాయత్నం



మదనపల్లెక్రైం, మే 1 ప్రభాతవార్త :
మదనపల్లెలోని ఓ రియల్టర్ శ్రీనివాసులురెడ్డిపై తన సొంత అన్న హత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుని కుటుంబీకుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. స్థానిక సిటిఎం రోడ్డులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న రియల్టర్ శ్రీనివాసులురెడ్డికి సొంత అన్న రమణారెడ్డి, అయన కుమారుడు మనోజ్‌కుమార్‌రెడ్డిలకు ఇంటి విషయమై గొడవలు ఉన్నాయి. బుధవారం ఇంటిముందు నిలబడి ఉన్న శ్రీనివాసులురెడ్డిపై రమణారెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డిలు ఇద్దరూ ఒక్కసారిగా కత్తులు, కొడవళ్ళతో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. దాడిలో గాయపడిన శ్రీనివాసులురెడ్డిని కుటుంబసభ్యులు మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని తిరుపతికి రెఫర్ చేశారు. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గువ్వల చెరువు గోపగుడిపల్లెలో టీడీపీలోకి చేరికలు



రామాపురం, మే 1, ప్రభాతవార్త: మండలంలోని గువ్వల చెరువు, గోపగుడిపల్లె పంచాయతీలో ముంగర రెడ్డయ్యతో పాటు మరికొంత మంది వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరికి కండువాలు కప్పి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు పార్టీలోకి చేరారు. వీరితో పాటు వారి అనుచర వర్గం గ్రామంలోని పలు కుటుంబాలు వైసీపీని తెదేపాలో చేరారు.

## మదనపల్లెలో ఘనంగా మేడే వేడుకలు

మదనపల్లె, మే 1 ప్రభాతవార్త :




పట్టణంలో బుధవారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ, సిపిఎం, ఏఐటియుసి, సిఐటియు నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందు జెండావిష్కరణలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. మేడే గొప్పతనాన్ని వివరిస్తూ జెండాలు చేతపట్టుకొని ర్యాలీ చేపట్టారు. సిపిఐ నాయకులు క్రిష్ణప్ప, సాంబశివ, సిపిఎం నాయకులు శ్రీనివాసులు, హరీంద్రనాథ్‌వర్మ, జయమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళి, మస్తాన్‌లు మేడే ఉత్సవాల్లో పాల్గొని పెద్దఎత్తున చేపట్టారు. నీరుగట్టువారిపల్లెలోని సివిల్‌సప్లై గోడౌన్ వద్ద మేడే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మే 1న కార్మిక దినోత్సవంగా ప్రపంచం వ్యాప్తంగా జరపాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్ణయించడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు, శ్రామిక ప్రజలు మేడే దినోత్సవాన్ని జరుపుకొంటున్నారన్నారు. కార్మికులారా ఏకంకండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక వ్యతిరేకాలపై పోరాటాలు చేయాలన్నారు. ఆర్టీసి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మేడే ఉత్సవాలను నిర్వహించారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న నిస్సార్‌అహ్మద్



రామసముద్రం, మే 1 ప్రభాతవార్త:
మండలంలోని అరికల, మానేవారిపల్లె పంచాయితీల్లో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డిలు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. వీరికి ముందుగా అక్కులరెడ్డి జయరామిరెడ్డిల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి బాణసంచాపేల్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ ఇంటింటా తిరిగి జగన్ ప్రవేశపెట్టిన పథకాలు, ఇటీవల విడుదల చేసిన మెన్‌పేస్టుపై వివరంగా వివరించి ఓటును అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని సూచించారు. ఎంపి అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## కార్మిక వర్గాల పండుగ మేడే

పులివెందుల రూరల్, మే 1, ప్రభాతవార్త :



ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న కార్మిక, కర్షక వర్గాల పండుగ మే డే అని పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందుల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చలపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ టైటస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమానికి మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యాంగ హక్కులను సంరక్షిస్తూ కార్మిక, కర్షక ప్రయోజనాలను కాపాడడంలో, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు కోడిరమణ, కార్మిక సంఘం సెక్రెటరీ సన, కోశాధికారి రవి, సభ్యులు శ్రీను, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి - డీఎస్పీ వినోద్‌కుమార్

పులివెందుల, మే 1, ప్రభాతవార్త :
ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమారాధ్వర్యంలో పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ నుండి వెంకటేశ్వరస్వామి గుడి మీదుగా పాతబస్టాండు వరకు కేంద్ర, రాష్ట్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు చర్యలు తీసుకుంటామని, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ సీఐ శంకర్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి, సీఐ శ్రీనివాసనాయక్, పులివెందుల ఎస్సై అరుణ్‌రెడ్డి, తొండూరు ఎస్సై లక్ష్మీనారాయణ, వేముల ఎస్సై ధనుంజయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

సంబేపల్లె, మే 1, ప్రభాతవార్త: రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి అవకాశం ఇస్తే రాయచోటి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని మండిపల్లి కుటుంబీకులైన హరిత, శ్రీలత, శ్రీవిద్య, సౌమ్యరెడ్డిలు ఓటర్లను కోరారు. మండలంలోని గ్రామాల్లో బుధవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి రాయచోటి ఎమ్మెల్యేగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైకిల్‌కు ఓటెయ్యండి.. అభివృద్ధిలో భాగస్వాములు కండి..

### - ఉపాధి కూలీలకు సూపర్ సిక్స్ పథకాలను వివరించిన మాజీ ఎమ్మెల్యే



రామాపురం, మే 1, ప్రభాతవార్త:
సైకిల్ గుర్తుకు ఓటు వేయండి అభివృద్ధిలో భాగస్వాములు కండి అంటూ లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే టీడీపీ సీనియర్ నాయకులు గడికోట ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లె పంచాయతీలోని కస్పా, కొత్తపల్లె, రాచపల్లి పంచాయతీ బీదవాండ్లపల్లి గ్రామాల్లో బుధవారం మాజీ లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రచారానికి వచ్చిన నాయకులకు గ్రామ ప్రజలు గజమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్లగుట్టపల్లె గ్రామంలోని జమ్ముగుంటలోని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మద్దిరేవుల రమేష్‌రెడ్డి, మద్దిరేవుల రవికుమార్‌రెడ్డి, సిలేకాంపల్లె శివారెడ్డి, ఆంజనేయరెడ్డి, గడికోట ఆంజనేయరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సూరుం శివారెడ్డి, దేరంగుల శ్రీనివాసులు, దేరంగుల శంకరయ్య, రమణ యాదవ్, నర్సుపల్లిసహదేవరెడ్డి, భవనంవెంకటరామిరెడ్డి, సహదేవరెడ్డి, వెంకట సుబ్బయ్య, గోవిందరెడ్డి, రామకృష్ణగౌడ్, గంప సుబ్బ రాయుడు, టీడీపీ, జనసేన, బీజేపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థి కిశోర్‌కుమార్‌రెడ్డికే మా మద్దతు

### పీలేరు నియోజకవర్గం దివ్యాంగుల యూనియన్ అధ్యక్షులు రఘు

కలికిరి, మే 1, ప్రభాతవార్త:



పీలేరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికే మా మద్దతంటూ పీలేరు నియోజకవర్గం దివ్యాంగుల సంఘం యూనియన్ అధ్యక్షులు కందూరు రఘు పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దివ్యాంగులకు రూ.6వేలు పింఛను ప్రకటించడం దివ్యాంగులకు ఓ వరమన్నారు. దివ్యాంగులు పనులు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో దివ్యాంగుల కష్టాలు గుర్తించిన పార్టీ తెదేపా అన్నారు. పీలేరు నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఎందరినో ఆదుకున్న ఘనత నల్లారి కుటుంబానికే దక్కుతుందన్నారు. కావునా మే 13న జరగనున్న ఎన్నికలలో దివ్యాంగులమందరం ఏకమై తెదేపాకు ఓట్లు వేసి పీలేరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకుంటామన్నారు. నియోజకవర్గంలో పర్యటించి కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

## ప్రచారంలో దూకుడు పెంచిన నాయకులు

కలికిరి, మే 1, ప్రభాతవార్త: కలికిరి మండలంలోని 14 పంచాయతీల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల అనుమతితో గ్రామాల్లో తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో దూకుడు పెంచారు. కలికిరి మండలంలో రాజంపేట పార్లమెంట్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, కలికిరి మండలం టీడీపీ రైతు సంఘం అధ్యక్షుడు సురేష్‌కుమార్‌రెడ్డి, మేడికుర్తి పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు పూర్ణచంద్ర, మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పల్లవోలు పంచాయతీ మాజీ సర్పంచ్ సాబుద్దీన్, చీకటిపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కంభం వెంకటరమణారెడ్డి, కొట్టాల చల్లయ్య, హేమాంబర్‌లు ప్రచారం ముమ్మరం చేశారు. తెదేపా సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, కూటమి నాయకులు నల్లారి ఆనంద్‌రెడ్డి, రాజంపేట టీడీపీ కురభ సంఘం నాయకులు జనార్ధన్‌గౌడ్, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్‌కుమార్, కలికిరి మండలం తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసులు, మర్రికుంటపల్లె పంచాయతీ సీనియర్ నాయకులు మహేష్, చెన్నభసవ, సీనియర్ నాయకులు వాసనూరి చిన్నరెడ్డయ్య, శంకరప్ప, కలికిరి పంచాయతీ టీడీపీ యువ నాయకులు హరి ప్రచారం నిర్వహించారు ఇంటింటికి వెళ్లి తెదేపా మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కిశోర్‌కుమార్‌రెడ్డిని, కమలం గుర్తుకు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. అధిక సంఖ్యలో మమిళా కార్యకర్తలు, టీడీపీ నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొనడంతో ప్రచారంలో దూకుడు పెరిగింది. ఎట్టకేలకు ఎన్నికల ప్రచారంలో తెదేపా నాయకులు ముందుండి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గౌస్‌బాషా, మహబూబ్ బాషా, ఎద్దులవారిపల్లె శ్రీనివాసులు, వెంకటరమణ, ఓబులేసు పురం సుబ్బరాయుడు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయుధ బలగాలతో కవాతు

ప్రొద్దుటూరు క్రైం, మే 1, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు టు టౌన్ సీఐ అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో బుధవారం నడింపల్లి, కోట స్ట్రీట్, దస్తగిరిపేట, జిన్నారోడ్డు, అలిబేగ్ స్ట్రీట్‌లలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

## ఘనంగా మేడే దినోత్సవం..

కడప లీగల్, మే 1, ప్రభాతవార్త: లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే మే డే దినోత్సవాన్ని కడప నగరం ప్రకృతి నగర్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.బాబాఫకృద్దీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యతను వివరించారు. కార్మికులు ప్రభఉత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, కనీస వేతనాల చట్టం గురించి వివరించారు. ఈ శ్రమ కార్డులను గురించి తెలిపారు. న్యాయసేవవాదికార సంస్థ విధి విధానాలు తెలిపారు. పారా లీగల్ వాలంటరీలు, ప్యానల్ న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం యొక్క విధి విధానాలు తెలిపారు. లోక్ అదాలత్ ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటటీ కమిషనర్ ఆఫ్ లేబర్, కడప అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన కృష్ణవేణి



రామాపురం, మే 1, ప్రభాతవార్త: మండలంలోని ఇటీవల జరిగిన ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశ పరీక్షలో నల్లగుట్టపల్లి బీసీ కాలనీకి చెందిన విద్యార్థులు దేరంగుల కృష్ణవేణి 73 మార్కులతో మొదటి ర్యాంకు సాధించగా ముక్కుపోగు వైష్ణవవి 64 మార్కులతో 3వ ర్యాంకు సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడుఎస్.ఎండీరఫి, ఉపాధ్యాయురాలు సుజాతలు విద్యార్థులను అభినందించారు. గత సంవత్సరంలో కూడా అదే పాఠశాల నుంచి మొదటి ర్యాంకు సాధించారు. అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు విశ్వనాథ్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశ పరిక్ష ఫలితాలు విడుదల



లక్కిరెడ్డిపల్లె, మే 1.ప్రభాతవార్త:
ఏపీ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశం కొరుకు ఏప్రిల్ 21న పరీక్ష నిర్వహించారు అందరి ఫలితాలు విడుదలయ్యాయి ఈ జాబితా వివరాలు ఏపి మొడల్ స్కూల్ బోర్డు నందు బోర్డులో ఏర్పాటు చేశారు మార్కులు మెరిట్ కేటగిరి ప్రకారం ఎంపిక చేసి త్వరలో పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభిస్తామని ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి తెలిపారు.

## కోసువారిపల్లెలో జయచంద్రారెడ్డికి బ్రహ్మరథం

తంబళ్లపల్లె, మే 1, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో బుధవారం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డికి స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఉదయం ఆయన కోసువారిపల్లెలో విస్తృతంగా పర్యటించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. జయచంద్రారెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నాకు టికెట్ ఇచ్చారని అందుకు ఆయనకు రుణపడి ఉంటానని తనను గెలిపించి ఆయనకు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానాస్పద కేసులో భర్త, అత్తమామల అరెస్ట్, రిమాండ్- రిమ్స్ సీఐ

కడప క్రైం, మే 1, ప్రభాతవార్త: కడప నగరం రిమ్స్ పీఎస్ పరిధిలోని రామాంజనేయపురంలోని సాగర్ కాలనీలో గత వారం లతిక అలియాస్ లత అనే వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందిన కేసులో ఆమె భర్త సాయి, అత్తమామలు పద్మ, లింగన్నలను కడప నగరం పాత బైపాస్ వద్ద అరెస్టు చేసినట్లు రిమ్స్ సీఐ రామచంద్ర తెలిపారు. వారిని రిమాండ్ తరలించినట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బిటి కళాశాలలో రహస్య విచారణపై బివైఎస్ నిరసనలు



మదనపల్లె, మే 1 ప్రభాతవార్త :
బిటి కళాశాలలో ఆర్‌జేడి రహస్య విచారణ జరపడంపై బహుజన యువసేన నాయకులు కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం బిటి కళాశాలపై వచ్చిన ఫిర్యాదులపై కమిటీ కన్వీనర్ ఆర్‌జేడి విచారణ చేపట్టారు. ఈ విచారణ విషయం తెలుసుకొన్న బివైఎస్ అధ్యక్షులు పునిత్ కళాశాల వద్దకు వెళ్ళగా లోనికి వచ్చేందుకు అనుమతులు లేవంటూ చెప్పడం జరిగిందన్నారు. .ఈ కార్యక్రమం లో ఉత్తన్న, గంగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంక్షన్లు అకౌంట్లలో వేయడమంటే ప్రభుత్వఅసమర్ధతను ప్రతిపక్షంపైనెట్టడమే...?

పెద్దమండ్యం ఏప్రిల్ 1 ప్రభాతవార్త
పెంక్షన్లు సజావుగా పంపిణీ చేయడానికి వాలంటీర్లు లేకున్నా ప్రభుత్వ సచివాలయాల్లో సిబ్బందిఉన్నారు. వారితోపెంక్షన్లు ఇంటివద్దకే అందించవచ్చు. కానిఅలాచేయడంవల్ల ప్రభుత్వంకు ఏమిలాభం..అదేప్రతిపక్షాలుపెంక్షన్ పంపిణీచేయకుండా అడ్డుకుం టుందని చెపితే జగన్‌ప్రభుత్వానికి సానుభూతి పెరుగుతుందని ప్రభుత్వప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఎత్తగడ వేశారు. ఎన్నికల అధికారులు ముందస్తుగా సచివాలయ సిబ్బందిచే ఇంటివద్దకే పెంక్షన్లు అందించాలని సూచించినా అందుకువిరుద్ధంగా లబ్ధిదా రుల ఖాతాలకుజమచేసి ఇబ్బందులనుస ృష్టిస్తుంది. ఇదిప్రజలు గమనించాలని టిడిపి మండలకన్వీనర ప్రసాద్ అన్నారు. వృద్ధుల కు వితంతువులకు పెంక్షన్‌ఇంటివద్దకే అందించాలని ప్రభుత్వానికి చంద్రబాబు. పవన్‌కళ్యాణ్‌లు సూచించినా ప్రభుత్వం ససేమిరా అంటూ ఇబ్బంపెడుతుందన్నారు. ఇందులో తెలుగుదేశం, జనసేనలకు ఎలాంటి సంబందంలేదు. టీడిపి అధికారంలోకి వస్తేఇంటివద్దకే 4వేలుపెంక్షన్ అందిస్తామని అన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

గాలివీడు, మే 1(ప్రభాతవార్త):



నేడు రాయచోటి పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి విచ్చేయనున్న మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం గాలివీడులోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు మండలంలోని అన్ని గ్రామాల నుండి ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు చంద్రబాబు పర్యటనలో పాల్గొనాలన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు చంద్రబాబు రాయచోటికి రానున్నారని తెలిపారు.

## మేడే స్ఫూర్తితో ముందుకు సాగుదాం

బద్వేలు అర్బన్ , మే 1 :
కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మేడే స్ఫూర్తితో కార్మికవర్గం ఐక్య పోరాటాలతో ముందుకు సాగాలని సీఐటీయూ నాయకులు గండి గురయ్య పేర్కొన్నారు. బుధవారం సీఐటీయూ జెండాను మఠం ఐదు రోడ్ల కూడలిలో గుర్రయ్యతో పాటు సునీల్‌మార్, హరిలు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమం మీద ప్రత్యేక శ్రద్ధపెట్టాల్సింది పోయి కార్మికుల హక్కులను కాలరాసే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా ఆటో కార్మికులకు , ప్రజలకు , పెట్రోలు, డీజల్ ధరలు పెరగడంతో అధిక భారాలు మోయలేక ప్రజలు నిరంతరం ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేక త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్పు చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. మేడే స్ఫూర్తితో రానున్న కాలంలో మరిన్ని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేరి, బిగ్‌బాస్, వీరనారాయణ, చక్రవర్తి, సీహెచ్. గుర్రయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ వితరణ

ప్రభాతవార్త :రోజురోజుకు అధికమవుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని సోమవారం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కోటా సుమన్, షుగర్‌వ్యాధి నిపుణురాలు డాక్టర్ వైవి.సరస్వతి కుటుంబ సభ్యుల సహకారంతోమైదుకూరులోని మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 400 కుపైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్యవర్తక సంఘం కమిటి మెంబర్ జొన్నలగడ్డ సుధాకర్ , నేలపాటి గోవిందు చేతుల మీదుగా పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కోటా సుబ్బారావు, సతీమణి విజయలక్ష్మి, కుమారుడు సంజీవని హస్పిటల్ డాక్టర్ కోట సుమన్ బద్వేలు ప్రాంతంలో నిరుపేద ప్రజలకు అనేకమందికి వైద్యసేవలనందిస్తూ సామాజిక సేవలలో కూడా వారుముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించడం పట్ల వారికి శాలువా వేసి వారి సేవలను అభినందించారు. రాబోయే రోజులలోఇలాంటి సేవా కార్యక్రమాలు తాము నిరంతరాయంగా చేస్తూ తమ ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలను అందించేందుకుకృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవని హాస్పిటల్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా ఎన్నికల ప్రచారం

పుల్లంపేట, మే 1, ప్రభాతవార్త:
పుల్లంపేట మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం రెండు పార్టీల నాయకులు పోటాపోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం వైయస్సార్సీపి పార్టీ నాయకులు ముద్దా బాబుల్ రెడ్డి డాక్టర్ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ నాయకులు కార్యకర్తలు కలిసి రామసముద్రం పి వి జి పల్లె పంచాయతీలోని విస్త ృత పర్యటన చేసి వైయస్సార్సీపి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే ఉమ్మడి జనసేన బిజెపి టిడిపి నాయకులు కొత్తపేట శ్రీరాముల పేట మిట్ట గ్రామాల్లో పర్యటించి జనసేన బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## ఈవియంల ప్రారంభంపై శిక్షణా కార్యక్రమం,

మైదుకూరు మే 1, ప్రభాతవార్త : మైదుకూరు నియోజకవర్గంలోని మైదుకూరు మునిసిపాలిటీ కార్యాలయం నందు పోస్టల్‌బ్యాలెట్, వోం ఓటింగ్, ఈవియం ప్రారంభించడం వంటి అంశాలపై సెక్టర్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, వోం ఓటింగ్ సిబ్బందికిశిక్షణ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్ ఏ.చంద్రమోహన్, సహాయ రిటర్నింగ్ అధికారి వై.నరేంద్రారెడ్డి మరియు యంపిడివోలు, తహసీల్దారులు, ఇతర సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ఘణంగా 138వ మే డే వేడుకలు

లక్కిరెడ్డిపల్లె, మే 1, ప్రభాతవార్త:
ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మే డే ను బుధవారం లక్కిరెడ్డిపల్లె పట్టణంలో సివిల్ సప్లై గోడౌన్ వద్ద హమాలీ కార్మికులతో కలిసి అన్నమయ్య జిల్లా ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మే డే అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ మండల నాయకులు ఫరీద్ షఫి దర్బార్ ముబారక్ వెంకటేష్ ఆరిఫ్ కిషాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు



పీలేరు, మే 01 ప్రభాతవార్తః షీ దివ్య యోగా విద్యాలయం ఆధ్వర్యంలో 4వ తేదీ నుంచి పాఠశాలలు తెరిచేవరకు మదనపల్లె ఆకుల బాస్కర్ మాస్టర్ యోగా శిక్షణ లో పిల్లలకు, పెద్దలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంట వరకు ప్రత్యేక యోగ శిక్షణ తరగతులు నిర్వహించబడునని నిర్వాహకులుడాక్టర్ పీవీయస్ లక్ష్మి అన్నారు. పిల్లలకు 150 ఆసనాలు నేర్పించబడును, పెద్దలకు అన్ని రకాల జబ్బులు తగ్గించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసే గొప్ప అవకాశం కావున మీరు సంప్రదించాల్సిన నెంబర్లు905967679, 9948244442ల ను సంప్రదించాలని పీవీఎస్ లక్ష్మి యోగ తెరఫిస్టు తెలిపారు .

## మాకు రక్షణ కల్పించాలని కలెక్టరు, ఎస్పీలకు వినతి

ప్రొద్దుటూరు క్రైం, మే 1, ప్రభాతవార్త: మాకు రక్షణ కల్పించాలని తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ, కలెక్టర్లకు చాపాడు మండలం అనంతపురం గ్రామ ప్రజలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రానున్న ఎన్నికల్లో తెదేపా ఏజెంట్లుగా కూర్చున్నా వారికి మద్దతు పలికిని మీ భూములు బీడు పెట్టించి మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తామని బెదిరిస్తున్నారని వైసీపీ నాయకుల తీరుపై భయాందోళన చెందుతున్నామని ఎస్పీ, కలెక్టర్లను కోరుతున్నామన్నారు. తమకు రక్షణ కల్పించి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని వేడుకుంటున్నారు. రఘురామిరెడ్డి, నాగిరెడ్డి, అశోక్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరుల నుంచి తమకు రక్షణ కల్పించాలని చాపాడు మండలం అనంతపురం గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

## ముఖ్య అతిధులుగా పాల్గొన్న డీఎల్, పుట్టా

ఖాజీపేట, మే 01, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జి.ఎ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం ఖాజీపేట ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగామైదుకూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్‌ను, మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డిని ఆర్యవైశ్యులు శాలువా, పూలమాలలతో ఘణంగా సత్కరించారు. అనంతరం డీఎల్ రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనపై అవగాహణ లేని మూర్ఖుడని మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకుఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే అదే ఫ్యాన్‌కు ఉరి చేసుకోవాల్సి వస్తుందని ప్రజలను హెచ్చరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆర్యవైశ్యులందరూ పుట్టా సుధాకర్ యాదవ్‌కుమద్దతు తెలిపి సుధాకర్ యాదవ్ గెలుపుకు కృషి చేయాలని డీఎల్ తెలిపారు. పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఖాజీపేటలోని ఆర్యవైశ్యులతో మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి ఎంతో ఆత్మీయ భావం కలిగి ఉండేవారనిఅదేవిధంగా నేను కూడ ఎల్లవేళలా ఆర్యవైశ్యులతో ఆత్మీయ భావం కలిగి ఉంటానన్నారు. ఖాజీపేటలో ఎవరైన ఆర్యవైశ్యులను భయభ్రాంతులకు గురి చేస్తే నేను ముందుండి మీకు అండగా ఉంటానని సుధాకర్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, గంగవరం ఆదినారాయణ రెడ్డి, ఐ టీడీపీ మండల కన్వీనర్ పాపన మల్లికార్జున రెడ్డి, దాసరి శ్రీనివాసులు, గోవిందు, సుబ్బయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మిదేవి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, సుంకు సత్యం, పుట్ట వెంకటస్వామి యాదవ్, ఆర్యవైశ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



ప్రొద్దుటూరు అర్బన్, మే 01, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరులో పురాణ వెంకట మల్లీశ్వరి(73) అనే వృద్ధురాలు గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులుఎవరూ ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగాఅంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్‌రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సుభహాన్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, టౌన్ సెక్రటరీ నరేంద్ర కుమార్, కృప అగ్ని షారున్ ట్రస్టు సభ్యులు సుమన్‌బాబు, సురేష్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైన దాతలు ఉంటే 82972 53484, 91822 44150, 78931 18896 అనే నంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ సత్ప్రవర్తనతో మెలగాలన్న సీఐ

ముద్దనూరు, మే 01, ప్రభాతవార్త:



రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు బుధవారం నాడు సాయంత్రం స్థానిక ముద్దనూరు పోలీస్‌స్టేషన్ నందు మండలంలోని రౌడీషీటర్లను మరియుఇతర కేసులలో ముద్దాయిలను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి సత్ప్రవర్తనతో మెలగాలని ఎలాంటి గొడవలకు, ముఠా కక్షలకు వెలితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. మీకు ఏవైనా సమస్యలు ఉన్నా మా దృష్టికితీసుకువచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకొని ఇంటి వద్దే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైనుద్దీన్, ఏఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి



ఖాజీపేట, మే 01, ప్రభాతవార్త: చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని మైదుకూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుప్తా సుధాకర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని పత్తూరు పంచాయతీ నాగపట్నంగ్రామానికి చెందిన వైకాపా నాయకులు తలుపుల చంద్రశేఖర్, ముప్పల శ్రీనివాస రాజు, చంద్రమోహన్, మురళీకృష్ణ, ఓబులనాయుడు, సుమన్ తదితరులు వారి అనుచరులు సుమారు 70కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గంతెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, వెంకటస్వామి, దుగ్గిరెడ్డిమురళీమోహన్‌రెడ్డి, గంగవరంఆదినారాయణరెడ్డి, బ్రహ్మానాయుడు, నరసయ్య, నాగపట్నం రామసుబ్బయ్య, మామిళ్ల కృష్ణారెడ్డి, దాసరి శ్రీనివాసులు, రావులపల్లె ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి, లక్ష్మిరెడ్డితో పాటు సీనియర్ తేదేపా నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### - జిల్లా అధికార ప్రతినిధి ఆడిటర్ మన్సూర్ అలీ

రాయచోటి గ్రామీణ, మే 1, ప్రభాతవార్త:



రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి, రాయచోటి నియోజకవర్గంలో శ్రీకాంత్‌రెడ్డిని ఢీకొనే శక్తి ఏ రాజకీయ నాయకులకు లేదని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా గెలుపు ఖాయమని జిల్లా అధికార ప్రతినిధి ఆడిటర్ మన్సూర్ అలీ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## మండలంలో సుగవాసి సుడిగాలి పర్యటన

### - పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరిక

సుండుపల్లె, మే 1, ప్రభాతవార్త: మండలంలో చిన్న గొల్లపల్లె గ్రామంలో రాజంపేట టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీడీపీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు సుడిగాలి పర్యటన చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెదేపా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

- కుటుంబ సభ్యులను పరామర్శించిన ముక్కా సాయివికాస్‌రెడ్డి



ఓబులవారిపల్లె, మే 1, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం బొమ్మవరం దళితవాడకు చెందిన ఉప్పుటూరు చక్రపాణి(35) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. విషయం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు ముక్కా వికాస్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన క్రియలు ఆర్థిక సహాయం అందించారు. పిల్లలకు విద్య ఖర్చులు గాను అన్ని విధాలా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిచ్చిరాజు కుమారుడు సుబ్బరాజు, చౌడవరం సుబ్బరాసయ్య, బొమ్మ చెంగయ్య, రాష్ట్ర దళిత నాయకులు మల్లికార్జున, రైల్వేకోడూరు సంతోష్, డా.దాసరి సుబ్రమణ్యం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



కడప వైద్యవిభాగం, మే 1, ప్రభాతవార్త:

కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మేడే సందర్భంగా జజెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నగర ప్రజలకే మేడే శుభాకాంక్షలు తెలిపారు. మేడు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు మధురెడ్డి, కార్మిక నాయకులు హబీబుల్లా, అశోక్‌రావు, యశ్వంత్, శ్రీనివాసులురెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బాబు, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, మహిళా నాయకురాలు శ్యామలాదేవి, లావణ్య, నాగరత్న, రమాదేవి, లక్ష్మీదేవి, పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద కేసులో భర్త, అత్తమామల అరెస్ట్, రిమాండ్- రిమ్స్ సీఐ

కడప క్రైం, మే 1, ప్రభాతవార్త:

కడప నగరం రిమ్స్ పీఎస్ పరిధిలోని రామాంజనేయపురంలోని సాగర్ కాలనీలో గత వారం లతిక అలియాస్ లత అనే వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందిన కేసులో ఆమె భర్త సాయి, అత్తమామలు పద్మ, లింగన్నలను కడప నగరం పాత బైపాస్ వద్ద అరెస్టు చేసినట్లు రిమ్స్ సీఐ రామచంద్ర తెలిపారు. వారిని రిమాండ్ తరలించినట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### మాకు రక్షణ కల్పించాలని కలెక్టరు, ఎస్పీలకు వినతి

ప్రొద్దుటూరు క్రైం, మే 1, ప్రభాతవార్త:

మాకు రక్షణ కల్పించాలని తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ, కలెక్టర్లకు చాపాడు మండలం అనంతపురం గ్రామ ప్రజలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రానున్న ఎన్నికల్లో తెదేపా ఏజెంట్లుగా కూర్చున్నా వారికి మద్దతు పలికిని మీ భూములు బీడు పెట్టించి మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తామని బెదిరిస్తున్నారని వైసీపీ నాయకుల తీరుపై భయాందోళన చెందుతున్నామని ఎస్పీ, కలెక్టర్లను కోరుతున్నామన్నారు. తమకు రక్షణ కల్పించి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని వేడుకుంటున్నారు. రఘురామిరెడ్డి, నాగిరెడ్డి, అశోక్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరుల నుంచి తమకు రక్షణ కల్పించాలని చాపాడు మండలం అనంతపురం గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సిండ్రోమ్ చిన్నారికి పునర్జన్మ

### - వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

కడప వైద్యవిభాగం, మే 1, ప్రభాతవార్త:

కడప నగరంలోని బాలాజీనగర్‌లో ఉన్న కేఎస్‌హెచ్ పురిటి, చిన్న పిల్లల ఆసుపత్రిలో మల్టీ ఆర్గన్ డిస్ ఫంక్షన్ సిండ్రోమ్‌తో ఉన్న పురిటి బిడ్డకు వైద్యులు పునర్వ్రం పోశారు. వివాహై 15 సంవత్సరాలకు లేక లేక జన్మించిన ఆడపిల్ల జన్మించిందని సంతోసించే లోపే శిశువు అవయవలు పని చేయడం లేదని తెలియడంతో ఆ దంపతులు విలవిలలాడిపోయారు. చికిత్స అనంతరం నవజాత శిశువు ఆరోగ్యంగా ఉండడంతో వారి సంతోషానికి అవధులు లేవు. మైదుకూరుకు చెందిన రామకృష్ణ, రోజాలు శిశును వైద్యులు డా.కె.సుమియతో కలిసి ప్రముఖ పురిటి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.కె.హుసేన్‌లు మీడియా సమావేశంలో శిశువు వైద్యం గురించి వివరించారు. బిడ్డకు పునర్జన్మను ప్రసాదించడంతో ఆ తల్లిదండ్రులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అరాచక పాలనను అంతమొందించండి

## టిడిపి అభ్యర్ధి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు అర్బన్, మే 01, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు బంగారయ్య కొట్టాలు ప్రాంతాల నందు ఎన్నికల ప్రచారంలో వార్డ్ ఇంచార్జ్ జింకా రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సంధర్భంగా నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జింకా రామకృష్ణ, సురేష్, ఉమ్మడిశెట్టి శంకర్, రవీంద్రబాబు, లీలా వెంకటరమణ, నాగేశ్వరరావు, సురేంద్ర, పట్టుపోగుల మధుసూధన్, ఉమ్మడిశెట్టి కుమార్, చంద్ర, పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మినారాయణమ్మ, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, తేదేపాపట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, సీతారామిరెడ్డి, మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి, నాయకులు నల్లబోతుల నాగరాజు, జనసేన నాయకులు జీలాన్, బీజేపి రాఘవేంద్రా, నరసింహ ప్రకాష్ పాల్గొన్నారు.

**Format C-1**
(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

**Name and address of candidate: YEDUGURI SANDINTI AVINASH REDDY, S/o YS.Bhaskar Reddy,** R/o D.No.3/9/76, Pulivendula Polymers, Near Venkatappa School Main Branch, Bakarapuram, Pulivendula, YSR Kadapa District - 516390.

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election **21 KADAPA PARLIAMENTARY CONSTITUENCY GENERAL ELECTIONS 2024** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. and date | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | **Principle Special Sessions Judge for CBI Cases Nampally, Hyderabad, Telangana State** | **RC- (S)/2020/CBI/SC-III/ NEW DELHI, (crime No.84/2019) dated 15.03.2019, Pulivendula Police Station U/G, YSR District) SC.No.1/2023** | **For the compliance of U/Sec 207 Cr.P.C** | **Sec 120-B, IPC, Punishment for Criminal Conspiracy, Sec 302 IPC Punishment for Murder, Sec.201 IPC punishment for Disappearance of evidence of offence, or Giving false information to screen offender** |
| 2 | **Hon'ble Judicial Magistrate of 1st Class Mydukur. YSR District AP** | **Crime No.418 of 2018 dated 08.08.2018** | **Charge sheet is not filed** | **U/Sec 341 IPC Punishment for wrongful restrain, U/sec 188 of IPC disobedience to orders duly promulgated by public servants, and U/sec 34 of IPC acts done by several persons in furtherance of common intention.** |

**(B) Details about cases of conviction for criminal offences : NO**

| Sl. No. | Name of the Court and dates of orders | Description of offence & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| | NIL | NIL | NIL |

House of people 21 Kadapa Parliamentary constituency

**Sd/-**
**Yeduguri Sandinti Avinash Reddy**

**FORMAT C-1**
**(for candidate to publish in Newspaper, TV)**
**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September,2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : RAGHURAMI REDDY SETTIPALLY
Door No.2/84-A, A. Nakkaladinne Village,Chapadu Mandal, YSR District, Andhra Pradesh

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
(Independent candidates should write "Independent" here)

Name of the Election : Legislative Assembly.

*Name of the Constituency : **133 – Mydukur Assembly Constituency**

**I, RAGHURAMI REDDY SETTIPALLY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal cases**

| Sl.No. | Name of Court | Case No. and date | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Judicial Magistrate of First Class, Mydukur | FIR No. 436 dated 21.08.2018 | Final Report filed | 143, 186, 153, 353, 355, 506 r/w 149 of IPC |
| 2 | Judicial Magistrate of First Class, Mydukur | FIR No. 191, dated 22.06.2016 | Final Report filed | 189, 506 r/w 34 of IPC |
| 3 | STC No.1/2023, Spl. Court for the Trial of Criminal Cases relating to Elected M.Ps and M.L.As for the state of A.P., | Crime No.8/ 2022, RPF, Kadapa | Trial started | 146, 147, 172-A of Railways Act |
| 4 | Judicial Magistrate of First Class, Mydukur | FIR No.418, dated 8-8-2018 | Final Report filed | 341, 188 r/w 34 of IPC |

(B) Details about cases of conviction for criminal offences

| S.No. | Name of Court and date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | Judicial Magistrate of First Class, Kadapa, 18-11-2014 | Wrongfully restraining any person, fine of Rs.400/- | Fine of Rs.400/- |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAS, mention the election concerned in place of name of constituency

Note:

1. The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in newspapers shall be published in font size of at least 12.

